క్లుప్తంగా

వార్డెన్, వాచ్‌మెన్ సస్పెన్షన్

కొత్తకోట రూరల్: కొత్తకోట మండలం అమడబాకుల శివారులోని టీజీ మోడల్ స్కూల్ (బాలికల) వార్డెన్, వాచ్‌మెన్‌ను సస్పెండ్ చేసినట్లు ప్రిన్సిపాల్ మల్లికార్జున్‌గౌడ్ మంగళవారం తెలిపారు. హాస్టల్ వార్డెన్ ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు కొంతకాలంగా ఆరోపణలు వస్తున్నాయి. ఈ నెల 18న సదరు వ్యక్తి హాస్టల్‌కు రావడంతో గ్రామస్తులు మండల విద్యాధికారి కృష్ణయ్యకు సమాచారమిచ్చారు. ఆయన పాఠశాలకు చేరుకొని విచారణ చేపట్టి వార్డెన్, వాచ్‌మెన్‌ను సస్పెండ్ చేశారు.

'కేంద్ర విధానాలను ఎండగట్టాలి'



వనపర్తి రూరల్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు అధ్యక్షతన సీఐటీయూ, ఏఐటీయూసీ, టీయూసీఐ తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టాలని నిర్ణయించారు. నాలుగు లేబరు కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లు 2022 రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలన్నారు. సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు పుట్టా ఆంజనేయులు, శ్రీహరి, మేకల ఆంజనేయులు, పరమేశ్వరాచారి, శ్రీరాం, గోపాలకృష్ణ, రమేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చిన్నంబావి: మండలంలోని వెలగొండకు చెందిన అల్లన్న ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరాడు. వైద్య ఖర్చుల కోసం దరఖాస్తు చేసుకోగా.. సీఎం సహాయనిధి నుంచి మంజూరయిన రూ.25వేల చెక్కును కాంగ్రెస్ నాయకులు బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నరసింహ, వెంకటకృష్ణారెడ్డి, నాగరాజ్, మాజీ ఎంపీటీసీ మహదేవ్‌గౌడ్, గోపాల్ గౌడు, రమేష్, కురుమూర్తిగౌడ్ తదితరులు పాల్గొన్నారు

ప్రొసీడింగ్ కాపీ అందజేత



వనపర్తి రూరల్: ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని సవాయిగుడెం గ్రామంలో డీఆర్డీఓ ఉమాదేవి పాల్గొని మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మరుగుదొడ్లు లేని లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాఘవ, ఏపీఓ సుకన్య, ఈసీ భాస్కర్, కార్యదర్శి రెహనా, ఎఫ్ఏ ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వీపనగండ్ల: మండలంలోని కల్వరాలలో మంగళవారం ఇంటర్నేషనల్ లయన్స్‌క్లబ్ ఆమనగల్, హైదరాబాద్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న 16 మంది వైద్యులు 300లకు పైగా రోగులను పరిక్షించి వారికి అవసరమైన సూచనలు, సలహాలతో పాటు మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వర్‌రావు, అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఏరియా లీడర్ చెన్నకేశవరెడ్డి, డాక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ధీరజ్‌రెడ్డి, రాఘవేందర్, నారాయణ, జీహెచ్‌ఎం రాజవర్ధనాచారి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

కొత్తకోట: బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రాచాల యుగంధర్ అభిమాన సంఘం సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ వేడుకలకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాచాల యుగంధర్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



'ఉపాధి' పనుల్లో అలసత్వం వద్దు

- ఉపాధి పనులపై సామాజిక సర్వే
- రూ.2.73కోట్ల పనులు
- రికవరీ చేసింది రూ.56వేలు
- సిబ్బందికి రూ.5 వేల జరిమానా



మాట్లాడుతున్న ఏపీడీ నాగేందర్

అమరచింత: ఉపాధి పనుల్లో అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని ఈజీఎస్ ఏపీడీ నాగేందర్ అన్నారు. వారం రోజుల పాటు గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి పనుల సామాజిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో మండల స్థాయి ఉపాధి పనుల సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో 2023–2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జరిగిన ఈజీఎస్ పనులతో పాటు పంచాయతీరాజ్ పనులపై డీఆర్‌పీలు సేకరించిన వివరాలను సభలో ఉంచారు. దీనిపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లు వివరించారు. అనంతరం ఏపీడీ మాట్లాడుతూ ఈజీఎస్, పంచాయతీరాజ్ పనులు మండలంలోని 14 గ్రామాల్లో రూ.2.73 కోట్ల మేరకు ఖర్చు చేశామన్నారు. వీటిలో కూలీలకు డబ్బులు అందకపోవడం వంటి ఘటనలపై సామాజిక తనిఖీ అధికారులు ఇచ్చిన నివేదిక ప్రకారం రూ.56 వేలు రికవరీ చేసి, వాటిని భర్తీ చేయాలని సంబంధిత ఇన్‌చార్జ్ ఏపీఓకు సూచించారు.

అర్హులందరికీ పని

మండలంలోని చంద్రగఢ్, నాగల్‌కడ్మూర్, చింతరెడ్డిపల్లి, ధర్మాపురం, మస్తీపురం గ్రామాల్లో జాబ్‌కార్డులు కలిగి ఉన్న వ్యక్తులు పనిచేయకున్నా.. వారి స్థానంలో ఇతరులు పనిచేశారని వేతనాలు ఇవ్వడం ఏమిటని ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రశ్నించారు. ఈజీఎస్ సిబ్బంది చేసిన తప్పిదాలపై రూ.5 వేల జరిమాన విధించారు. ఉపాధి పనులు కావాలని కోరుకున్న ప్రతి ఒక్కరికి జాబ్‌కార్డులు ఇవ్వడమే కాకుండా వారికి అడిగిన వెంటనే పనులను కల్పించాలని సూచించారు. పనిచేసిన ప్రతి కూలీతో మస్టర్ సంతకం చేయించాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీడీ సుల్తాన్, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి రహీం, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ నరసింహులు, మదనాపురం ఏపీఓ బాలయ్య, ఇన్‌చార్జ్ జేపీఓ రఘు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి



గోపాల్‌పేట తహసీల్దార్ తిలక్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గోపాల్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన పేదలకు విద్య, వైద్యం, ఇల్లు, ఉపాధి, ఎకరా పొలం అందించాలని డీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు గోపాల్‌పేట మండల కేంద్రంతో పాటు రేవల్లి మండల కేంద్రంలో సైతం తహసీల్దార్లు తిలక్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీదేవికి ఐదు డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అందించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలో వెనుకబడిన వారికి నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని, అందరికీ ఉపాధి చూపించాలని, అర్హులందరికీ సాగునీటి సౌకర్యంతో ఎకరం పొలం అందించడంతో పాటు రెండు వందల గజాల స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వసతులు సమకూరేలా చూడాలని డీఎస్పీ నాయకులు కోరారు. కార్యక్రమంలో మన్యం, లక్ష్మణ్, మండల కార్యదర్శి రాములు, కోశాధికారి కిరణ్, నాయకులు రాములు, కోటేశ్వర్ పాల్గొన్నారు.

గిరిజనులకు భూమి పట్టాలు ఇవ్వాలి



ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ఖిల్లాఘనపురం: మండలంలోని మామిడిమాడ, షాపురం, కర్నెతండా, వెనికితండా, మేడిబావి తండా, బక్క తండా, ముందలి తండా, మిట్యా తండాలకు చెందిన సుమారు 400 గిరిజన కుటుంబాలకు చెందిన వారు తాతల కాలం నాటి నుంచి సాగు చేస్తున్న సుమారు 463 ఎకరాల భూములకు సంబంధించిన పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాజు, అంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు ఈ విషయమై వనపర్తిలో ఆర్‌డీఓకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాగిర్ధార్ వ్యవస్థ రద్దయినా.. జాగీర్దార్లు రాజా శ్యామ్‌కరణ్ బహదూర్, రాజా మోహన్‌కరణ్ బహదూర్ ఇద్దరి పేర్ల మీదనే వందల ఎకరాలు ఉండటం ఏమిటని ప్రశ్నించారు. సాగు చేస్తున్న గిరిజనుల పేర్లు మాత్రం నేటికీ కాస్తు కాలంలోనే ఉండటం బాధాకరమన్నారు. ఇప్పటికైన ఉన్నత స్థాయి అధికారులు స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అజయ్, సహాయ కార్యదర్శి ఆర్.దేవన్న తదితరులు ఉన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు



అవగాహన కల్పిస్తున్న సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్

ఆత్మకూర్: కళాశాలలు, పాఠశాలల్లో సీనియర్లు జూనియర్లపై ర్యాగింగ్‌కు పాల్పడితే తెలంగాణ ర్యాగింగ్ ప్రొహిబిషన్ యాక్టు 1197 ప్రకారం చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ అన్నారు. మంగళవారం స్థానిక వికాస్ కళాశాలలో ర్యాగింగ్ నిర్మూలన అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తోటి విద్యార్థులను ర్యాగింగ్ పేరిట అవమానాలకు గురిచేసిన, దాడులకు పాల్పడిన, ఆత్మహత్యలకు ప్రేరేపించిన, నిర్బంధాలకు గురిచేసిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఇంటర్‌నెట్ వినియోగం పెరిగిన తర్వాత సైబర్ నేరాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. అపరచిత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్‌కు వ్యక్తిగత ఓటీపీలు, బ్యాంకు వివరాలు, చెప్పొద్దని సూచించారు.

'ఉపాధి' పనులపై సమీక్ష

చిన్నంబావి: 2025–26 సంవత్సరానికి గాను నిర్వహించే ఉపాధి పనులపై మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రమణరావు పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం పరిధిలో జరుగుతున్న పనులపై, 2025–26 సంవత్సరానికి పనుల గుర్తింపు విరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పనుల గుర్తింపును పకడ్బందీగా నిర్వహించాలని, గ్రామ పంచాయతీ నర్సరీలలో మట్టి సేకరణ, బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేసి విత్తనాలను విత్తుకోవాలని సూచించారు. కులగణన సర్వే సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ శేఖర్ గౌడు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

పాన్‌గల్: భూ తగాదాల నేపథ్యంలో మినుము పంటకు నష్టం కలిగించిన ఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రేమద్దులకు చెందిన మీదిండ్ల ఉమేష్ చంద్ర సర్వే నెం.337లో మినుము పంటను సాగు చేశారు. ఇదే గ్రామానికి చెందిన పాలివారు భగవంతు పాత గొడవలను మనస్సులో పెట్టుకొని ఈ నెల 17వ తేదీన పంట పొలంలో ఎవరూ లేని సమయంలో మీదిండ్ల ఉమేష్‌చంద్రకు చెందిన మినుము పంటను ధ్వంసం చేసి నష్టం కలిగించాడు. మినుముల పంటను ధ్వంసం చేసి నష్టం కలిగించడంతో దాదాపుగా రూ.75వేల వరకు నష్టం జరిగిందన్నారు. మినుము పంటను ధ్వంసం చేసిన భగవంతుపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మీదిండ్ల ఉమేష్‌చంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా ఊరడమ్మ ఉత్సవాలు



ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అమరచింత: పట్టణ నడిబొడ్డున వెలసినఊరడమ్మ దేవత జాతరను మంగళవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు మంగమ్మ నాగభూషణంగౌడ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి తీపి వంటకాలతో తయారు చేసిన బోనాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో అమ్మవారి జాతరను మూడు రోజుల పాటు నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ అని నిర్వాహకులు తాటికొండ రమేష్, వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

కేతేపల్లిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ యువత ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా చైర్మన్ గోవర్ధన్‌సాగర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో గతంలో గ్రంథాలయం ఉండేదని, అనివార్య కారణాలతో గ్రంథాలయం తొలగించడంతో విద్యార్థులు, యువతకు ఇబ్బందిగా మారిందన్నారు. గ్రంథాలయం ఏర్పాటు చేయడం ద్వారా వివిధ పోటీ పరీక్షలకు చదివే వారికి ఉపయోగకరంగా, అక్షరాస్యతను పెంపొందించేందుకు అవకాశం ఉంటుందనే విషయాన్ని వినతిపత్రంలో వివరించినట్లు వారు పేర్కొన్నారు. దీనికి చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ మంత్రి జూపల్లి సహకారంతో గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సురేష్

అమరచింత: గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఎన్నో విధాలుగా ఉపయోగపడుతాయని ఎస్ఐ సురేష్ తెలిపారు. మండలంలోని కిష్టంపల్లిలో మంగళవారం సీసీ కెమెరాల ఏర్పాటు గురించి ప్రజలతో పాటు ఆయా రాజకీయ పార్టీల నాయకులతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలు గ్రామంలోని నలుమూలల ఉంటే రాత్రి వేళల్లో అపరచిత వ్యక్తుల వల్ల కలిగే అనర్థాలను గుర్తించడమే కాకుండా చోరీలు, నేరాలు నియంత్రించే అవకాశం ఉందన్నారు. పదిహేను రోజుల కిందట గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో నవజాత శిశువును ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లారని, సీసీ కెమెరాలు ఉంటే వారెవరో గుర్తించే అవకాశం ఉండేదన్నారు. గ్రామ ప్రజలు సమిష్టిగా సీసీ కెమెరాలను ఏర్పాటుకు సహకరించాలని కోరారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన తర్వాత వాటిని పోలీస్ స్టేషన్ నుంచే మానిటరింగ్ చేస్తూ నేరాలు జరగకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో కురుమన్న, మల్లారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు కౌన్సిల్‌గా విజయభాస్కర్‌రెడ్డి



ఆత్మకూర్: తెలంగాణ హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్‌గా ఆత్మకూర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది విజయభాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. మంగళవారం నియామక పత్రాలను రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా విజయభాస్కర్ రెడ్డి అందుకున్నారు. రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ తరఫున హైకోర్టులో కేసులు వాదించడానికి నియమించినట్లు విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విజయభాస్కర్‌రెడ్డిని స్థానిక న్యాయవాదులు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.

వేతనాలు లేకుండా ఎలా బతికేది?



ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందిస్తున్న పార్ట్‌టైం ఉద్యోగులు

గోపాల్‌పేట: మూడు నెలల నుంచి జీతాలు రాకుంటే ఇల్లు ఎలా గడుస్తుందని, వెంటనే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని పార్ట్‌టైం టీచర్లు, జూనియర్ లెక్చరర్లు అన్నారు. మూడు నెలలుగా తమకు జీతాలు చెల్లించకపోవడంతో మంగళవారం నుంచి అదనపు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా గురుకులాల్లో పార్ట్‌టైం టీచర్లు, లెక్చరర్లుగా పనిచేస్తున్నామని, రెగ్యూలర్ ఉద్యోగులతో సమానంగా స్పెషల్ డ్యూటీస్, సూపర్‌విజన్ స్టడీ, నైట్ స్టడీ, హాలిడే డ్యూటీలతో పాటు అదనంగా కేటాయించిన డ్యూటీలు అన్నీ నిర్వహిస్తున్నా కూడా తమకు మూడు నెలలుగా ఎందుకు జీతాలు నిలిపివేశారో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రిన్సిపాల్ ఆరోగ్యకు వినతిపత్రం అందించారు.

వాహనాల తనిఖీ

ఆత్మకూర్: అనుమతులు లేని వాహనాలు వినియోగిస్తే చర్యలు తప్పవని సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట వాహనాల తనిఖీలను ముమ్మరంగా చేపట్టారు. లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెంట్, ఆర్సీలు ఉంటేనే వాహనాలు నడపాలని సూచించారు. ఎలాంటి పత్రాలు లేని 11 వాహనాలకు జరిమానా విధించారు. అలాగే ఇసుక ట్రాక్టర్లను కూడా తనిఖీ చేసి అనుమతి పత్రాలు పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బీచుపల్లి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఇందిరాగాంధీతోనే పేదలకు సంక్షేమం



వనపర్తిలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: మాజీ ప్రధాని ఇందిరాగాంధీతోనే దేశంలో పేదలకు సంక్షేమ పథకాలు అందాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు ప్రశ్నించే ధైర్యాన్ని నేర్పించారన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆస్పత్రులు, పాఠశాలల్లో విద్యార్థులకు పండ్లు, బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, సత్యశీలారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగ ప్రశాంత్, జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు రమేష్, మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, చీర్ల విజయ్‌చందర్, గంగాధర్‌గౌడ్, రహ్మతుల్లా, పరమేష్, తులసీరాజ్, నల్గొండ శ్రీను, అరుణ్ కుమార్, మహంకాళి విష్ణు, పోసిరిగారి విష్ణు, క్యామ రాజు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



గోపాల్‌పేటలో..



కొత్తకోటలో..

సర్వేకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలి

ఆత్మకూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మండల ప్రత్యేకాధికారి బీరం సుబ్బారెడ్డి, తహసీల్దార్ చాంద్‌పాషా, ఎంపీడీఓ సుజాత, ఎంపీఓ శ్రీరాంరెడి, కమిషనర్ శశిధర్ అన్నారు. మండలంలో 6,231 కుటుంబాలు, మున్సిపాలిటీలో 3,400 కుటుంబాలు ఉన్నాయని మంగళవారం నాటికి 75 శాతం నమోదు పూర్తయిందని అధికారులు తెలిపారు.

చిన్నంబావి: కులగణన సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్యుమరేటర్లను డీఎల్‌పీఓ రఘునాథ్‌రెడ్డి సూచించారు. ఆయన మండలంలోని చెల్లపాడులో పర్యటించి, సర్వేను పరిశీలించారు. అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమణరావు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరుగుతూ 28 జీపీల్లో 815 ఇళ్ల నుంచి వివరాలను సేకరించినట్లు అధికారులు పేర్కొన్నారు. సర్వే వివరాలను ఎంపీడీఓ గోవిందర్‌రావు మండలంలోని చింతకుంట, మాందాపూర్ గ్రామాల్లో పరిశీలించి ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపీఓ కుర్మయ్య, పంచాయతీ కార్యదర్శులు రాధమ్మ, ఆంజనేయులు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠాపన పూజలు



ప్రతిష్ఠ పూజల్లో పాల్గొన్న నిర్వాహకులు, భక్తులు

ఆత్మకూర్: మండలంలోని బాలకిష్టాపూర్ గ్రామ శివారులోని శ్రీఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో కోదండరామస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు రెండో రోజు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం ఉదయం ప్రాతకాలపూజ, యంత్రాభిశేకం, జపాలు, హోమం, విగ్రహాల గ్రామోత్సవం, మహాన్నపనం, ధాన్యాధివాసం, శయ్యాధివాసం, మంగళహారతి, వేదస్వస్తి, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం మృత్సంగ్రహణం, అంకురారోపణ, మూలమంత్ర జపాలు, దీక్షా హోమం, జలాధివాసం, మహామంగళహారతి, వేద స్వస్తి, తీర్థప్రసాద వినియోగం తదితర పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

నేడు విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం....

బుధవారం ఉదయం 10గంటలకు సీతారాములవారు, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందని, భక్తులు వేలాదిగా తరలిరావాలని నిర్వాహకులు కోరారు. అంతకంటే ముందు ప్రాతకాల పూజ, గర్తన్యాసం, యంత్ర ప్రతిష్ఠ, కుష్మాండబలి, చక్షాగ్నిజ్వాల, బలిదానం, మహాపూర్ణహుతి, కలశోద్వాసన, కలశజలమార్జన, ఆశీర్వచనం తదితర పూజ కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. పూజల్లో గాడి లక్ష్మీనారాయణ, అరుణ, మాజీసర్పంచులు సత్యన్న, తుకరాంనాయక్, నిర్వాహకులు మాసన్న, చిరంజీవి, గాగ్యనాయక్, భక్తులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన' విజయాలపై కళాజాతా

అమరచింత: ప్రజా ప్రభుత్వంలో ప్రజాపాలనలో ప్రజలకు ఏడాదిలో వర్తింపచేసిన పథకాల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రజావిజయోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా కళాకారులతో కలిసి ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈనెల 19 నుంచి డిసెంబర్ 7 వరకు కళాజాతా ద్వార ప్రభుత్వం ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ నురుల్‌నదీం, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్, తెలంగాణ సాంస్కృతిక సారథి ఆర్గనైజర్ శివలింగం, రాధ, శ్రీదేవి, వెంకటేష్ పాల్గొన్నారు.

ధ్యాన మహాయాగానికి తరలిరండి

ఆత్మకూర్: కడ్తాల్‌లోని మహేశ్వర మహా పిరమిడ్ ధ్యానశక్తి మహాక్షేత్రంలో డిసెంబర్ 21 నుంచి 31 వరకు నిర్వహించే బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ధ్యాన మహాయాగానికి ధ్యానులు తరలిరావాలని ట్రస్టు సభ్యుడు దామోదర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆత్మసాయి పిరమిడ్ ధ్యాన మందిరంలో ధ్యానుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రజనికాంత్, కల్వాల శివరామయ్య, రాజు, గోపాల్, ప్రమీల, రాజవర్ధన్‌రెడ్డి, పల్లవి పాల్గొన్నారు.